విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 12, నవంబర్ 2024

పసలేని ప్రభుత్వ బడ్జెట్



విశాలాంధ్ర - నంద్యాల అర్బన్ : కూటమి ప్రభుత్వం సోమవారం రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పసలేని బడ్జెట్ అని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కింద సరిపోదని సూపర్ సిక్స్ పథకాలకు అమలు చేయడానికి ఏమాత్రం సరిపోవని ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించడం శోచనీయమన్నారు. బడ్జెట్ కేటాయింపులో ప్రభుత్వ ఉద్యోగుల జీతాలుతో పాటు ఇతర శాఖల నిర్వహణకే ఎక్కువ ఖర్చవుతాదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు లేవని కొత్త జిల్లాలకు ఇలాంటి నిధులు కేటాయించకపోవడం చూస్తుంటే ఆర్థిక తోడ్పాటు ఉండదని అర్థమవుతుందన్నారు. చేనేత, మత్స్య శాఖలకు బడ్జెట్లో వుసేలేదని మైనార్టీ శాఖకు కేటాయించిన నిధులు మైనార్టీలకు ఇచ్చిన హామీలకే సరిపోవుఅన్నారు. గృహ నిర్మాణలకు, గ్రామాభివృద్ధికి, రోడ్లు భవనాలకు, వ్యవసాయ శాఖలకు, పాఠశాల ఉన్నత విద్యకు, మహిళా శిశు సంక్షేమ శాఖకు కేటాయించిన నిధులు తూతూ మంత్రంలా ఉన్నాయని పేరుకు మాత్రమే బడ్జెట్ ఉన్న ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదని రంగనాయుడు ఎద్దేవా చేశారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - చాగలమర్రి : సీజనల్ వ్యాధుల పట్ల పాడి రైతులు,గొర్రెల పెంపకందారులు అప్ర మత్తంగా ఉండాలని ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు వరప్రసాద్ కోరారు.ఈ నెల 10 న మండలం లోని కేపీ తాండ గ్రామంలో బొబ్బదాల వ్యాధితో గొర్రెలు మృతి అన్న కథనానికి అధికారులు స్పందించారు.గ్రామంలో సహాయ సంచాలకులు ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పశు వైద్యులు సాయిబాబా, రవీంద్రారెడ్డిలు గొర్రెలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు.గొర్రెలపెంపకందారులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పశువులకు,గొర్రెలకు ఏవైన వ్యాధుల లక్షణాలు కనిపిస్తే సంబంధిత పశువైద్యశాలలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వెటర్నరి సిబ్బంది కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్కారు సొమ్ము రాళ్లపాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : జగనన్న భూరక్షా పథకం కోసం గత ప్రభుత్వం కొనుగోలు చేసిన గ్రానైట్ సర్వే రాళ్లను మండల పరిషత్ కార్యాలయంలో సమీపంలో పడేశారు. రైతులకు ఇష్టం లేక పోయిన వైసీపీ ప్రభుత్వం బలవంతంగా చేపట్టిన భూసర్వే అటకెక్కడంతో హద్దు రాళ్లు ఇలా నిరుపయోగంగా మారాయి. పాలకుల అనాలోచిత నిర్ణయాలతో ప్రజా ధనం రాళ్లపాలైందని పలువురు విమర్శిస్తున్నారు. మరో వైపు ఈ రాళ్ల కొనుగోలులోని అవకతవకలు జరిగా యన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పేదలకు స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - మహానంది : పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున మంజూరు చేయాలని కోరుతూ ఈనెల 18న గ్రామ సచివాలయాల వద్ద వ్యక్తిగత అర్జీల సమర్పణ ఆందోళన,కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ పిలుపునిచ్చారు. మహానంది మండలం బుక్కాపురం గ్రామ సిపిఐ శాఖ సమావేశం శాఖ కార్యదర్శి రాజేశ్వరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందని ఆయా ఇళ్లస్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగ్యంకాని ప్రాంతాలలో కేటాయించడం అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్లస్థలాలు చూపలేదు. ప్రభుత్వం ఇచ్చే 1 సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని సిపిఐ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు)లు ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ముఖ్యమంత్రి అదేవిధంగా హామీ ఇస్తూ, ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగింది. ఇప్పటికే పట్టణాల్లో 1 సెంటు పట్టా ఉన్నవారు 2 సెంట్ల కొరకు, గ్రామాల్లో ఒక టిన్నర సెంట్లకు పైబడి పట్టా ఉన్నవారు 3 సెంట్ల కొరకు దరఖాస్తులు చేయాలని ఇళ్లస్థలాలు లేనివారు కొత్తగా తమ వ్యక్తిగత అర్జీలతో ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగాపై నాయకులు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఆర్ సామేలు మండల సహాయకార్యదర్శి టి.వెంకటేశ్వర్లు, శాఖ సభ్యులు. షేక్.బాషా.వడ్డే. వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - బేతంచెర్ల : పట్టణంలోని పాణ్యం జూనియర్ కళశాలలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ అధ్యక్షతన సోమవారం ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానంతరం బేతంచెర్ల మండల అధ్యక్ష కార్యదర్శులతో పాటు 11 మంది విద్యార్థి నాయకులతో నూతన ఏఐఎస్ఎఫ్ కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం నంద్యాల పట్టణంలో జరగబోయే ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ప్రథమ మహాసభ ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు యస్న భార్గవ్,నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్,జిల్లా కోశాధికారి సురేష్,జిల్లా సహాయ కార్యదర్శిఎర్రిస్వామి లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల ఏఐఎస్ఎఫ్ నాయకులు తరుణ్, బాలకృష్ణ, హర్ష, ప్రదీప్, కిరణ్ మరియు కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సమన్వయకర్తగా బాలు యాదవ్

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : కాంగ్రెస్ పార్టీ బనగానపల్లె నియోజకవర్గం సమన్వయకర్తగా బాలు యాదవ్ నియమితులయ్యారు, రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల సోమవారం ప్రకటించిన జాబితాలో బాలు యాదవ్‌ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. బనగానపల్లె నియోజకవర్గం కోవెలకుంట్ల గ్రామానికి చెందిన బాలు యాదవ్ గత సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందినప్పటికీ ఆయన మీద విశ్వాసంతో పార్టీ అధిష్టానం ఆయనను రెండవసారి బనగాపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నియమించింది. ఈ సందర్భంగా ఆయన పిసిసి అధ్యక్షురాలు షర్మిల, జిల్లా అధ్యక్షులు జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉపాధి కూలీ మృతి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరు మండలం ఇందిరేశ్వరం గ్రామానికి చెందిన తమ్మినేని.గోపాల్ రెడ్డి అనే వ్యక్తి ఈ రోజు ఉదయం ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులు చేసేందుకు వెళ్లి అక్కడ పని చేస్తూ ఉండగానే గుండె పోటుకి గురై మరణించారు. ఆయన మరణంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

కొనేటిలో మునిగి బాలుడు మృతి

విశాలాంధ్ర - మహానంది : మహానంది క్షేత్రానికి దైవదర్శనార్థమై వచ్చి మృత్యువు ఒడికి చేరిన సంఘటన పలువురిని కంట తడి పెట్టించింది. కార్తీక మాసం రెండవ సోమవారం అనంతపురం జిల్లా, తాడిపత్రి మండలం,సెనగల గూడూరుకు చెందిన భక్తులు స్వామివారి దర్శనానికి వచ్చారు.చిన్న కొనేరులో పుణ్యస్నానాలు చేస్తుండగా చక్రదర్ రెడ్డి(9)అనే బాలుడు ఫీట్స్ రావడంతో నీటిలో మునిగి పోయాడు. స్థానిక భక్తులు గమనించి బయటికి తీశారు.అప్పటికే స్పృహ కోల్పోయిన బాలుడిని 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే బాలుడు మృతి చెందిన ట్లుగా తెలిపారు.స్వామివారి దర్శనానికి వచ్చి తమ ముద్దుల కుమారుడిని నిర్జీవంగా ఇంటికి తీసుకెళ్లాలసి వచ్చిందని కన్నీటి పర్వతమయ్యారు.

నేడు మెగా ఉచిత కంటి శిబిరం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని లలిత సుందరేశ్వరి ఆలయ ప్రాంగణం నందు నేడు మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వాల్మీకి సంఘం అధ్యక్షులు, టిడిపి నాయకులు యు.నరసింహులు సోమవారం తెలిపారు. రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు ఐ వి పక్కిర రెడ్డిల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నంద్యాల శాంతిరాం జనరల్ హాస్పిటల్ కంటి విభాగం వైద్యులు వైద్య శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. కంటికి సంబంధించిన అన్ని పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స అవసరమైన వారికి అదే రోజు హాస్పిటల్ కు తీసుకెళ్లి చికిత్స అందిస్తారని తెలిపారు. అవకాశాన్ని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

విశాలాంధ్ర - రుద్రవరం : గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ఈనెల 13న మండల పరిషత్ సమావేశ భవనంలో ఒక్కరోజు శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు.సోమవారం స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ పంచాయతీ గ్రామ అభివృద్ధి ప్రణాళిక శిక్షణ తరగతులకు మండల స్థాయి అధికారులైన పంచాయతీ రాజ్ ఏ ఈ, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ,ఉపాధి పథకం ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులు, వెటర్నరీ అసిస్టెంట్లు, వ్యవసాయ అధికారి, ఐసిడిఎస్ సూపర్వైజర్, సర్పంచులు ,జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ప్రతి గ్రామ ఐక్య సంఘం నుండి ఒక అధ్యక్షులు , డిజిటల్ అసిస్టెంట్లు హాజరు కావాలన్నారు. శిక్షణ తరగతికి వచ్చేవారు తప్పకుండా వారి ఆధార్ కార్డు , దానికి లింకు అయిన ఫోన్ నెంబర్ ను తీసుకురావాలని ఆమె తెలిపారు.

పేకాటరాయుళ్ళు అరెస్ట్

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని శెట్టివీడు గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న నలుగురు పేకాటరాయుళ్ళను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రమేష్ రెడ్డి తెలిపారు.రాబడిన సమాచారం మేరకు శెట్టివీడు తుప్పల్లో పేకాట స్థావరంపై సోమవారం దాడి చేసి పేకాట ఆడుతున్న మండలంలోని శెట్టివీడు గ్రామానికి చెందిన నరసింహ రావు,ముత్యాలపాడుకు చెందిన నల్లబోతుల పెద్దయ్య,రుద్రవరం మండలం ఆలమూరుకు చెందిన రాజశేఖర్,గోరెభాషలను అదుపులోకి తీసుకుని,వారి వద్ద నుండి రూ 17,850/- లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య డిమాండ్ చేశారు. ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం పిలుపు మేరకు సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రఘురాంమూర్తి అధ్యక్షతన భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ధర్నా అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సుంకయ్య మాట్లాడుతూ మన రాష్ట్రంలోని అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ చట్టం ఏర్పాటు చేయాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేశామన్నారు. పోరాట ఫలితంగా 1996 లో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడం జరిగిందన్నారు.2009లో ఆచట్టం రూపకల్పన చేసి కార్మికులకు లేబర్ ఆఫీసుల ద్వారా గుర్తింపు కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. నిర్మాణరంగం నుండి ఒక శాతం సెస్ ద్వారా వసూలు చేసిన నిధులను ఈసంక్షేమ బోర్డుకు జమ చేయాలని ఆ డబ్బులను భవన నిర్మాణ కార్మికుల అవసరానికే ఉపయోగించాలని ఆరోజు తీర్మానాలు చేసి నిధులు సమకూర్చడం జరిగిందని తెలిపారు. కానీ వైసిపి ప్రభుత్వం ఆ నిధులను పూర్తిగా వాడుకుని కార్మికులకు అన్యాయం చేసిందని ఇప్పుడు వచ్చిన టిడిపి ప్రభుత్వం ఆ బోర్డును మరలా ప్రారంభించి కార్మికుల పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బెనిఫిట్ లను అందివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె.ప్రసాద్, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి బాలకృష్ణ, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులుతోపాటు భవన నిర్మాణ కార్మికులు సుధాకర్ నాయుడు,నజీర్, మా భాష, తదితరులు పాల్గొన్నారు.

రైతాంగం సమస్యలు ప్రభుత్వానికి పట్టావా..?

విశాలాంధ్ర -డోన్ : రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు అన్నారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ డోన్ మండలంలోని సీసం గుంతల గ్రామ శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీసం గుంతల శాఖ కార్యదర్శి కే మనోహర్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని మన రాష్ట్రంలో రైతులు పరిస్థితి చాలా ధైర్యంగా ఉందని రైతే రాజు అని చెప్పుకునే రాజకీయ నాయకులు రాజకీయ పార్టీలు రైతుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతుకు గిట్టుబాటు ధర రావడం లేదని, దలార్లు, మిల్లర్లు రేటుని నిర్ణయం స్థాయికి వచ్చారని వీటిని నివారించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రభుత్వాలు నిమ్మకు నీరురెత్తే విధంగా వ్యవహరిస్తున్నాయన్నారు.రైతాంగసమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు మద్దతుగా రైతన్న సమస్యలు తీరే వరకు పోరాటాల నిర్వహించాలని రైతులకు అండగా నిలవ నిలబడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యకర్తలకు ఇక్కడ స్థానిక సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలని కోరారు. అదేవిధంగా మన రాష్ట్రంలో అనేక పంటలు సాగు చేస్తున్నారని వాటికి గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వాలు స్పందించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని తక్షణమే రైతుల అకౌంట్లో జమ చేయాలని రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు.అలాగే డోన్ పట్టణంలో వై ఎస్ నగర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య సీపీఐ మండల కార్యదర్శి బి.నారాయణ, సీపీఐ పట్టణ కార్యదర్శి మోటరాముడు,పట్టణ సహాయ కార్యదర్శి రామ్మోహన్, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, మహిళా సమైక్య జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి షమీం బేగం,లక్ష్మి దేవి,సీపీఐ శాఖ సహాయ కార్యదర్శి హరికృష్ణ,శివ రాజు,కృష్ణంరాజు,మద్దయ్య, కంబగిరి, ఈశ్వరయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

మౌలాన అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : దేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధులు భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశాభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమావేశంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, ఇతర ప్రజా ప్రతినిధులు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ ప్రగతికి, దేశ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, బెంగాలీ, హిందీ తదితర ఎన్నో భాషలు నేర్చుకోవడంతో పాటు తత్వశాస్త్రము, గణితము, చరిత్రలను అభ్యసించి తొలి విద్యాశాఖ మంత్రిగా దీర్ఘకాలం పనిచేసి దేశానికి విశిష్ట సేవలు అందించారని కలెక్టర్ కొనియాడారు. నేటి విద్యార్థులు కూడా ఆయన బాటలో నడిచి కొత్త విషయాలు నేర్చుకుని సమాజానికి ఉపయోగపడాలని హిత బోధ చేశారు. హిందూ, ముస్లిం సఖ్యతకు ఎంతో కృషి చేసి అందరూ కలిసిమెలిసి ఉండాలనే లక్ష్యంతో ద హిలాల్ పత్రికను స్థాపించి ఐక్యతకు అబుల్ కలాం ఆజాద్ కృషి చేశారన్నారు. మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఫరూక్ మన జిల్లాలో ఉండడం గొప్ప అవకాశమని ఉర్దూ పాఠశాలలు, కళాశాలలకున్న సమస్యలపై మంత్రి మార్గదర్శకాలతో పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటాన్ని ఆవిష్కరించి, గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు మెమొంటోలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. అలాగే మైనారిటీ పాత్రికేయులు ఉస్మాన్ భాష, ముస్తఫా, జాకీర్, నూర్ భాషా, హుస్సేన్ తదితరులను మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

కూటమి ప్రభుత్వములోనైనా బస్టాండు తీరు మారేనా..!

విశాలాంధ్ర - వెలుగోడు : మండల కేంద్రమైన వెలుగోడు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు అధ్వాన్న స్థితిలో ఉంది. వేల్పనూరు రస్తాలో ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేసి దాదాపు 20 ఏళ్ల అవుతున్నా ఇంతవరకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదు. ప్రయాణికులు కూర్చోవడానికి ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని అసౌకర్యంగా ఉంది. వెలుగోడు పట్టణ జనాభా సుమారు 40 వేల వరకు ఉంటుంది. చుట్టుపక్కల నాలుగు గ్రామాల నుంచి ప్రజలు ప్రయాణం చేయడానికి ఆర్టీసీ బస్టాండ్‌కు వస్తారు. ఈ బస్టాండ్ నుంచి ఆత్మకూరు, నంద్యాల, గడివేముల, నందికొట్కూరు ప్రాంతాలకు సుమారు 20 వరకు ప్రతిరోజు బస్సులు నడుస్తున్నాయి. బస్సులు ఆగేచోట ప్రయాణికులు కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేసినా, వారికి ఎలాంటి సౌకర్యము కల్పించలేదు. నీడ కోసం, వర్షం నుంచి ప్రయాణికులు రక్షించుకొనుటకు ఎలాంటి రేకుల షెడ్డు ఏర్పాటు చేయలేదు. త్రాగునీటి సౌకర్యము కల్పించలేదు. ఆర్టీసీ బస్టాండ్ మొత్తము గుంతల మయంగాఏర్పడడంతో వర్షాకాలంలో బురద నీటితో ప్రయాణికులు అగచాట్లు పడాల్సి వస్తుంది. బస్టాండ్ నుంచి నంద్యాల వైపు వెళ్లే రోడ్డు కూడా పూర్తి అధ్వాన్న స్థితికి చేరుకుంది. గుంతల మయమైన ఆర్టీసీ రోడ్డు వల్ల బస్సుల ప్లేట్లు విరిగిపోతున్నాయని ఆర్టీసీ డ్రైవర్లు వాపోతున్నారు.శ్రీశైలం శాసనసభ్యుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి సొంత మండలం అయిన వెలుగోడులో ఆర్టీసీ ఈ దుస్థితిలో ఉండటం గమనార్హం. కూటమి ప్రభుత్వములోనైనా ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆర్టీసీ బస్టాండ్ రూపురేఖలు మార్చాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్టాండ్‌లో కనీస వసతులు కల్పించాలని, బస్టాండులో సిమెంటు ప్లాట్ ఫామ్ నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాలలో జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రజలు సభ్యత్వం చేసుకొని నంద్యాల పేరును రాష్ట్ర స్థాయిలో నిలపాలని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా 4వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ షేక్ మజీద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని మాట్లాడుతూ కార్యకర్తల బాగే సీఎం చంద్రబాబు లక్ష్యమని, ఇందుకోసం జీవిత బీమాతో కూడిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని వెల్లడించారు. పార్టీ సభ్యత్వం కేవలం రూ.100 , ఈ సభ్యత్వంపై రూ.5 లక్షల వరకు బీమా సదుపాయం, ప్రమాదవశాత్తూ ఎవరైనా మృతి చెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఇన్సూరెన్స్‌తో పాటు మట్టి ఖర్చుల కోసం మరో రూ.10 వేలు ఇవ్వనున్నట్లు ఫిరోజ్ తెలిపారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కౌన్సిలర్లు ఖండే శ్యామ్ సుందర్ లాల్, తబ్రేజ్, మాజీ కౌన్సిలర్ రంగ ప్రసాద్, నాయకులు బింగుమళ్ల శ్యాంసుందర్, యూసుఫ్, సలాం, ఖాజా, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సోమవారం జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పి రవి అధ్యక్షత వహించి మాట్లాడుతూ స్వాతంత్ర భారతదేశానికి ప్రథమ విద్యాశాఖ మంత్రిగా విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని వచ్చి భారతీయ విద్యా వ్యవస్థను పటిష్టపరిచారన్నారు. ఐక్య కోఆర్డినేటర్ డాక్టర్. బి పరిమళాదేవి అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆజాద్ జీవితంలోని ప్రముఖమైన ఘట్టాలను ఆయన జీవిత చరిత్రను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలకు అనుగుణంగా విద్యలో మంచి ఫలితాలు సాధించి దేశాభివృద్ధిలో భాగం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

టీడీపీతోనే పేదలకు న్యాయం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: టిడిపి తోనే పేదలకు న్యాయం జరుగుతుందని టిడిపి ప్రధాన కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆయన సోమవారం విలేకరి సమావేశంలో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో పేదలకు అన్యాయం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళు లాగా భావించి పరిపాలన కొనసాగిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం రామకృష్ణారెడ్డి, గడ్డం అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్అండ్‌బి శాఖకు 9544 కోట్లు నిధులు

విశాలాంధ్ర - బనగానపల్లె: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో ఆర్ అండ్ బి శాఖకు 9,544 కోట్లు నిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడంపై బనగానపల్లె ఎమ్మెల్యే ఆంధ్రప్రదేశ్ ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నేడు ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఆర్ అండ్ బి శాఖకు నిధులు ఎక్కువగా కేటాయించడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు ధన్యవాదాలు తెలిపారు.

అదుపుతప్పి ఆటో బోల్తా..ఇద్దరికీ తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - రుద్రవరం : మండల పరిధి లోని ఆలమూరు గ్రామ సమీపంలో సోమవారం ఆటో అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన లో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. సోమవారం వారు తెలిపిన వివరాల మేరకు ఆలమూరు గ్రామానికి చెందిన అబ్దుల్, మధు అనే ఇద్దరు వ్యక్తులు నరసాపురం నుండి ఆలమూరు వైపు ఆటో లో వెళ్తుండగా మార్గమధ్యలో రోడ్డుపై రైతులు ఆరబెట్టిన మొక్కజొన్న గింజలను ఆటోను తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు పక్కన పడటం జరిగిందన్నారు. ఈ ప్రమాదంలో ఆటో లో ప్రయాణిస్తున్న అబ్దుల్, మధు అనేవారికి తీవ్ర గాయాలయ్యాయి అన్నారు. గాయాల పాలైన ఇద్దరిని చికిత్స నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని వారు తెలిపారు.

గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20 వరకు జరిగే 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని గ్రంథాలయ అధికారిని అరుణ కుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె మాట్లాడుతూ బాలల దినోత్సవం రోజు అయిన నవంబర్ 14న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 15న పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాల పై అవగాహన, పుస్తక పఠనం ప్రాముఖ్యత,16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు యస్.ఆర్.రంగనాధన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య తదితరులను స్మరించుకోవడం,17న కవి సమ్మేళనాలు,సెమినార్లు రచయితల సందేశాలు ఉంటాయ న్నారు. 18న విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాస రచన, వక్తృత్వ, క్విజ్, క్రీడల పోటీలు నిర్వహిస్తామన్నారు.19న మహిళలకు వివిధ కార్యక్రమాల్లో పోటీలు నిర్వహించుట రంగవల్లిక, అల్లికలు నిర్వహిస్తామన్నారు. 20న డిజిటల్ గ్రంథాలయాల పై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనం, గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు వేడుకలు ఉంటాయన్నారు. పాఠకులు,ప్రజలు, అధికారులు వారోత్సవాలను విజయవంతం చేయాలని అరుణకుమారి విజ్ఞప్తి చేశారు.

ఏపీ గవర్నమెంట్ స్కూల్ స్వీపర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శివ బాలకృష్ణ

విశాలాంధ్ర - బనగానపల్లె: ఏలూరులో జరిగిన ఏపీ గవర్నమెంట్ స్కూల్స్ స్వీపర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రెండో రాష్ట్ర మహాసభలో రెండవసారి ఏపీ గవర్నమెంట్ స్కూల్ స్వీపర్సు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామానికి చెందిన డి శివ బాలకృష్ణ. ఈయన ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఆయాలు స్వీపర్సు వీరందరికీ ఎన్నో ఉద్యమాలు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించి గతంలో 1000 రూపాయలు వేతనం ఉన్న దానిని 4000 రూపాయల వరకు,4000 ఉన్న వేతనాన్ని 6000 రూపాయల వరకు పెంచడం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారు. శివ బాలకృష్ణను పలువురు అభినందించడం జరిగింది.

ప్రభుత్వ పథకాలన్నీ లబ్ధిదారులకు చేరాలి

విశాలాంధ్ర - వెలుగోడు : ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు చేరేలా కార్యదర్శి అవగాహన కల్పించాలని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. వెలుగోడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవా రం కార్యదర్శులు,సచివాలయం సిబ్బందితో ప్రభుత్వ పథకాలపై సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు తెలియజెప్పి అర్హులైన వారికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో అన్నారు. ఏవో నరసింహారెడ్డి, ఈ ఓ ఆర్ డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఫేషియల్ యాప్ రద్దు చేయాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ఆత్మకూరు తాలూకా అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షతన తాలూకా బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫేషియల్ ఆప్ రద్దు చేయాలన్నారు. డి ఎ,జిపిఎఫ్ బకాయిలు అందేలా చేయాలి. సరెండర్ లీవ్ అరియర్స్ అందించాలి. ఎఫ్ టి ఏ లను అందించాలి. విలేజ్, వార్డ్ హెల్త్ సెక్రటరీ లకు హెల్త్ డ్యూటీ కాకుండా ఇతరు డ్యూటీలను వారితో చేయించరాదు.ఈ సమావేశము నందు జనరల్ సెక్రటరీ సి చంద్రశేఖర్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ట్రెజరర్ వై వెంకటరమణ ఎస్ ఆర్ బిసి డిపార్ట్మెంట్ వైస్ ప్రెసిడెంట్ ఈ వెంకటరమణ ఫారెస్ట్ డిపార్ట్మెంట్, పి.ప్రసాద్‌రావు సిరికల్చర్ డిపార్ట్మెంట్,జాయింట్ సెక్రటరీ ఎం.రసూల్,డి.నాగ దస్తగిరి సిరి కల్చర్ డిపార్ట్మెంట్,ఎం.జనార్ధన్‌రావు ఫారెస్ట్ డిపార్ట్మెంట్, పాల్గొన్నారు.

విద్యారంగానికి నిధులు పెంచాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : శాసనసభలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగా నికి 9.8 శాతం నిధులు మాత్రమే కేటాయించారని,గత బడ్జెట్ తో పోలిస్తే చాలా తక్కువ అని, విద్యారంగానికి ఈ నిధులు సరిపోవని,ఎస్టీ టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జవహర్ నాయక్ అన్నారు. సోమవారం నాడు ఆత్మకూరు పట్టణంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి చాలా తక్కువ నిధులు కేటాయించడం నిరాశ పరిచిందని, ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి 30 శాతం నిధులు కేటాయించాలని, నాడు నేడు పథకం కింద నిర్మించిన పాఠశాల భవనాలను పూర్తిచేయాలని,ఆర్థిక బకాయిలు చెల్లించాలని, 12వ పిఆర్సీ ప్రకటించి అమలు చేయాలని ఆయన కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 12, నవంబర్ 2024

జీఓ నెం 17ను రద్దుచేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జీవో నెంబర్ 17ను రద్దు చేయాలని ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆద్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలియచేశారు. సోమవారం ఏపీ భవననిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలియచేశారు. ఈ కార్యక్రమానికి భననిర్మాణ కార్మికసంఘం నగర కార్యదర్శి నల్లన్న అధ్యక్షత వహించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా కర్యాదర్శి ఎస్ మునెప్ప మాట్లాడుతూ గత ప్రభుత్వం జీవో నెంబర్ 17 తీసుకొచ్చి ఆ పథకాలకు నిధులు సంక్షేమ బోర్డులో ఉన్న 450 కోట్లు వాడుకొని కార్మికులను తీవ్రంగా అన్యాయం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వము మేము అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటామని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీలని అమలు చేయడంలోని ఈరాష్ట్ర ప్రభుత్వం పూర్తి విఫలం అయిందన్నారు. హామీలను తక్షణమే అమలు చేసి కార్మికులకు రావలసిన నిధులు మంజూరు చేయాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును వెంటనే ప్రారంభించాలని, ఉచిత ఇసుక పాలసీని సక్రమంగా అమలు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు 55 సంవత్సరాలు పైబడిన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని,కులకు అప్లై చేసుకున్న వారం లోపల గుర్తింపు కార్డు కార్మిక శాఖ నుండి కార్మికులకు ఇవ్వాలని,జీవో నంబర్ 17ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నికలలో ప్రభుత్వం భవననిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుచేయకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు బి.వెంకటేష్ జి.చంద్రశేఖర్ డిప్యూటీ కార్యదర్శి రామాంజనేయులు,వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి సి రహిమాన్, నాయకులు రేణుక, ఇర్మియ, ఆనంద్ ,కృష్ణ, నాయకులు ఈశ్వర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

యురేనియం తవ్వకాలు నిలుపు చేయాలి

ప్రజాప్రతినిధులు రాజీనామ చేయాలి
ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేధిక

విశాలాంధ్ర బ్యూరో -కర్నూలు : యురేనియం తవ్వకాలను ప్రభుత్వం వెంటనే నిలుపు దలచేయాలని, ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధి ఉంటే వెంటనే తమ పదవులకు రాజీనామ చేయాలని ప్రజాస్వామ్య ఐక్యవేధిక నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట వారు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంతకు సీఆర్ భవన్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి సీపీఐ నగర కార్యదర్శి పీ.రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బస్తిపాడు రామకృష్ణారెడ్డి , పిఓపి జిల్లా నాయకులు శ్రీనివాసరావు, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం,సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గిడ్డయ్య .సిపిఎం జిల్లా రైతు సంఘం కార్యదర్శి రామకృష్ణ ,ఎస్ డి పి ఐ జిల్లా నాయకులు చాంద్ బాషా ,వకీల్ భాష ,సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నరసింహులు,ఎస్‌యూసీఐ జిల్లా నాయకులు నాగన్న ,హరీష్ ,విరసం నాయకులు పాణి, ప్రజా పరిరక్షణ సమితి నాయకులు దేవిడ్ ,రాయలసీమ విద్యావంతుల వేదిక నాయకులు భాస్కర్ రెడ్డి ,కప్పట్రాళ్ల గ్రామ ప్రజలు ఎర్ర కౌలుట్ల ,సత్తయ్య ,జయన్న ,నెలిగొండ గ్రామం ప్రజలు రామలింగప్ప, బడెమ్మ ,పి కోటకొండ జి వెంకటేష్ ,గుండ్లకొండ గ్రామ ప్రజలు రామదాసు నాయుడు, గుడుమురాళ్ల సర్పంచ్ శేషి రెడ్డి ,ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పి యురేనియం తవ్వకాలను ఆపుదల చేయాలని లేని పక్షంలో గ్రామాల ప్రజలందరూ తిరగబడి ఇటు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి,కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. యురేనియం తవ్వకాల వల్ల గాలి ,నీరు వాతావరణం, పర్యావరణం, పంటలు మొత్తం కూడా కలుషితమై పోతుందన్నారు.భూమిలో పంటలు పండకుండగా ఆహార కొరత ఏర్పడి ప్రజలు ఆకలితో అలమటించే యురేనియం తవ్వకాలు మాకు వద్దు అన్నారు. వద్దని ప్రజలు గగోలు పెడుతున్న జిల్లాలోని ప్రజా ప్రతినిధులు గాని అధికారులు గాని కనీసం మాట్లాడదానికి కూడా ఇష్టపడతలేరని ప్రజాప్రతినిధులకు ఏమాత్రం ప్రజల పైన ప్రేమ ఉంటే తక్షణమే యురేనియం తవ్వకాల్ని నిలుపుదల చేయాలని నిలుపుదల చేయించాలని లేనిపక్షంలో తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రజాప్రతినిధులు ప్రజలలో ద్రోహులుగా నిలబడతారన్నారు. కడప జిల్లాలోని తుమ్మలపల్లి యురేనియం ప్లాంట్ దగ్గర నుండి దాదాపుగా 30 కిలోమీటర్ల మేర ప్రతి గ్రామంలో ప్రజలకు చర్మవ్యాధులు రావడం, జంతువులకు చర్మ వ్యాధులు రావడం ,వాతావరణం కలుషితం అయిందన్నారు. దాన్ని చూసైనా ప్రజా ప్రతినిధులు ప్రజల కోసం వారి పదవులు త్యాగం చేయనికి సిద్ధమవ్వాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కలిసి వినతిపత్రం అందచేశారు.యురేనియం తవ్వకాలు చేపట్టాలని ఎలాంటి అనుమతులు లేవని గ్రామాల ప్రజలు భయపడాల్సిన పనిలేదని మేము కూడా మీరు చేస్తున్నటువంటి ఆందోళనలు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లామని కనుక ప్రజలందరూ కూడా భయపడాల్సిన పనిలేదని కలెక్టర్ రంజిత్‌బాష ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేదిక నాయకులకు గ్రామాల ప్రజలకు హామీ ఇచ్చారు.

ప్రభుత్వ హామీల అమలు ఎక్కడ..?

విశాలాంధ్ర - మద్దికెర : 2024 ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. గత ప్రభుత్వ విధానాల వల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబానికి రూ 2 లక్షల 45 రూపాయలు రుణం ఉన్నది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితి అదేవిధంగా కోస్తా ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు వరదలతో ముంచేత్తడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో రైతులు 12 లక్షల ఎకరాలు పంటలు వేయలేకపోయారు.రబీ సీజన్ ప్రారంభమై పెట్టుబడి కోసం ఎదురు చూస్తున్న రైతులకు రూ 20 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేకపోయిందని ఇచ్చిన హామీల అమలు జాప్యం పై సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ నాగరాజు యాదవ్,వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కామ్రేడ్ కోదండ రాముడు ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ హుస్సేన్ భాషకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగిరెడ్డి, హనుమన్న, బొజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

ఉల్లిగడ్డల గరిష్ట ధర రూ.4850

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ కర్నూలు : వ్యవసాయ మార్కెట్ కు సోమవారం వివిధ పంటల ఉత్పత్తులు వచ్చాయి. 615 మంది రైతులు 12,061 క్వింటాళ్ల ఉల్లిగడ్డలు మార్కెట్‌కి వచ్చాయి. క్వింటాం మధ్యధర 4,019 గరిష్టధర 4,850 పలికింది. వేరుసెనగలు గరిష్ట ధర రూ.6269 పూల విత్తనాలు రూ.4,119 ఆముదాలు రూ.5,829 మొక్క జొన్నలు రూ.2,249 ఎండు మిరపకాయలు రూ.12,200 కొర్రలు రూ.3,209 మినుములు రూ.8,200 సోయాబీన్స్ రూ.4,1 91 సజ్జలు రూ.2185 వ్యాపారస్తులు కొనుగోలు చేశారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలోని శివారు కాలనీల్లో మౌలిక వసతుల కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 18 అర్జీలు వచ్చాయి.వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఆరోగ్యధికారి డా.కె.విశ్వేశ్వర్ రెడ్డి,సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈ సత్యనారాయణ,ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సోషల్ డెవలప్మెంట్ స్పెషలిస్ట్ (టిడ్కో) అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : 20 వార్డు లోని బిఆర్ అంబేద్కర్ కాలనీ ప్రజలకు ఇంటి పన్ను కరెంటు సౌకర్యం కల్పించాలని సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని స్పందనలో కమిషనర్ రవీంద్ర బాబుకు సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పిచారు. సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 20 వార్డులోని మారుతి మెగాసిటీ వెనుక భాగంలో ఉన్న అంబేద్కర్ కాలనీ వాసులకు ఇంటి పన్ను కరెంటు సౌకర్యం మంచినీటి కొళాయి కనెక్షన్లు రోడ్లు డ్రైనేజీ కాలువలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. తక్షణమే తమరు మాకు ఇంటి పన్నులు వేయాలని మంచినీటి కొళాయి కనెక్షన్ ఇవ్వాలని రోడ్లు మురికి కాలువలు వేయాలని కరెంటు సౌకర్యం కల్పించాలని తమరికి కాలనీవాసులుగా కమిషనర్ కోరారు. నగర సహాయ కార్యదర్శులు డి.శ్రీనివాసరావు,మహేష్, నగర నాయకులు కుమార్ రాజా రమేష్ అంబేడ్కర్ కాలనీ శాఖ కార్యదర్శి సత్యం రాజేష్, భీమిరెడ్డి కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హాలో విద్యార్థి..చలో ఆదోని

నేడు
ఆదోనిలో భారీ ర్యాలీ, బహిరంగ సభ , ఎర్ర జెండాలతో ఎరుపెక్కిన ఆదోని, విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఉద్యమమే...ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - ఆదోని : ఏఐఎస్ఎఫ్ కర్నూలు జిల్లా 30వ మహాసభలు ఆదోని పట్టణంలో రేపటి నుంచి జరగ బోతున్నాయని, మంగళవారం నిర్వహించే ర్యాలీ,బహి రంగ సభకు పెద్ద ఎత్తున విద్యార్థులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.షాబీర్ భాష, పిలుపునిచ్చారు. సోమవారం పట్ట ణంలోని స్థానిక రెవెన్యూ భవన్ నందు ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి షాబీర్ భాషా మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నూతన విద్యావిధానం పేరుతో శాస్త్రీయ భావజాలాన్ని తొలగించి,అశాస్త్రీయ భావజాలాన్ని పాఠ్యపుస్తకాలలో చేర్చి,విద్యార్థుల మెదళ్లను మరింత అజ్ఞానంలోకి నెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా కాషాయ కరణ, కార్పొరేటీక రణ, ప్రైవేటీకరణకు తెరలేపుతుందని అన్నారు. రాష్ట్రంలో జీవో నెం.117ను అమలు చేసి,జిల్లాలో అనేక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విలీన ప్రక్రియకు మొగ్గుచూపడం ద్వారా అనేక మంది 3,4,5 తరగతుల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అదే విధంగా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాల్లో బోధన, బోధనేతర పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. జిల్లాలో ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సంక్షేమ వసతి గృహాల్లో అనేక సమస్యలు విలయతాండవం చేస్తున్నప్పటికీ,రాష్ట్ర ప్రభుత్వం, సంక్షేమాధికారులు వాటిని గాలికొదిలేశారని విమర్శించారు. గతంలో యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారని, తక్షణమే ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. జిల్లాలో విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని, లిఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి రెడ్డి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం రెడ్డి ఫంక్షన్ హాల్ నందు బహిరంగసభ ఏర్పాటు చేశామని, ర్యాలీ బహిరంగ సభ కార్యక్రమాలకు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి,జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శరత్ కుమార్ ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి దస్తగిరి, జిల్లా నాయకులు లింగప్ప, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్, కోశాధికారి శేఖర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు లింగప్ప,మోహన్,వీర,వినయ్, హుసేని, మంజునాథ్, లక్ష్మీనారాయణతదితరులు పాల్గొన్నారు.

141 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే ఆహార ఉత్పత్తులను తిని ఆరోగ్యాన్ని కాపాడుకుందామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష పిలుపునిచ్చారు.సోమవారం కలెక్టరేట్ లో వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం స్టాల్‌ను కలెక్టర్ ప్రారంభించారు. స్టాల్‌లో ఏర్పాటు చేసిన ఆహార ఉత్పత్తులు, కూరగాయలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం అమలుకు ప్రాధాన్యత నిస్తోందని తెలిపారు.జిల్లాలో 141 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం అమలు చేసి 18 వేల ఎకరాల్లో రసాయనాలు లేకుండా పంటలను సాగు చేయడం జరుగుతోందన్నారు. రైతుకు నిరంతర ఆదాయం వచ్చేలా ఏటీఎం మోడల్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కలెక్టర్ తెలిపారు. 20 సెంట్ల విస్తీర్ణంలో చిన్న కమతాల్లో ప్రకృతి వ్యవసాయం అమలు ఏటీఎం ల ఉద్దేశ్యమని కలెక్టర్ తెలిపారు. హాస్టల్స్, పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో న్యూట్రి గార్డెన్స్ పెంచాలని కలెక్టర్ సూచించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పి.ఎల్. వరలక్ష్మి, రైతు సాధికార సంస్థ డిపిఎం చంద్రశేఖర్, కన్సల్టెంట్ లక్ష్మయ్య, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సందీప్ కుమార్,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పెద్దా రెడ్డీ..సర్పంచ్ నేనే నా..!

విశాలాంధ్ర - నందవరం : పంచాయితీ కార్యదర్శి పెద్దారెడ్డి నేను మీ దృష్టిలో సర్పంచ్ గా ఉన్నానా లేనా అని మాచాపురం సర్పంచ్ కిష్టప్ప ప్రశ్నించారు.ఎంపీడీవో పుల్లయ్యకు సర్పంచ్, వైకాపా నాయకులు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడైనా సర్పంచి గ్రామానికి మొదటి పౌరుడు అంటుంటే మాచాపురంలో మాత్రం విలువలేకపోయిందన్నారు. గ్రామంలో ఏ పని చేయాలన్న పంచాయతీ సర్పంచ్ కు తెలియజేయాలనీ, కానీ మాచపురంలో మాత్రం కార్యదర్శి పెద్దారెడ్డి ఎవరో చెప్పినట్లు వింటూ పంచాయతీ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారన్నారు. అనుమతి లేకుండా ఎక్కడ పడితే అక్కడ పైప్ లైన్లు, ముళ్ళకంపలు తొలగింపు, తీర్మానాలు ఇష్టానుసారంగా చేసుకొని అవినీతికి పాల్పడుతున్నారని, సర్పంచ్ అనుమతి లేకుండా పనులు చేయకూడదని ప్రశ్నిస్తే, నా పనులకు అడ్డు వస్తే నీ తీర్మానాలు ఆపుతానంటూ సర్పంచ్ అయినా నన్ను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కార్యదర్శి సర్పంచ్ కు చెప్పి పనులు చేయించాలని, లేకపోతే కార్యదర్శిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కోటేశ్వర, మోహన్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

రాంజల రోడ్డు పెద్ద పార్కును అభివృద్ధి చేయండి

విశాలాంధ్ర - ఆదోని : పట్టణంలోని అతిపెద్ద పార్క్ అయినా రాంజల రోడ్డు పెద్ద పార్కును అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలని హౌసింగ్ బోర్డ్ కాలనీ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ సత్యనారాయణ, సలహాదారులు కట్టా స్వామి దాస్ డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ కృష్ణకు పెద్ద పార్కును అభివృద్ధి చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామజల పెద్ద పార్కు నిర్మాణం చేపట్టి 30 ఏళ్లు కావొస్తుందని, ఒకప్పుడు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న పార్కును నిర్వీర్యం చేశారని, కావున మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెద్ద పార్కును అభివృద్ధి చేయాలని కోరారు. ముఖ్యంగా పార్కులో వాకర్స్ ట్రాక్ నిర్మాణం చేపట్టి, పిల్లల ఆట సామాగ్రిని అమర్చి పార్కును ప్రజలందరికీ అందుబాటులోకి వచ్చే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పార్కులో పెద్దపెద్ద విష సర్పాలు తిరుగుతున్నాయని వెంటనే పార్కును పరిశుభ్రం చేయించాలని కోరారు. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ కృష్ణ మాట్లాడుతూ త్వరలో పెద్ద పార్కు అభివృద్ధి జరిగే విధంగా అందుబాటులో తీసుకొస్తామని, వాకర్స్ కోసం వాకర్స్ ట్రాకింగ్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగదీష్, ఈరన్న కెట్టి, ఖాదర్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో జిల్లాకు తీవ్ర అన్యాయం

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

విశాలాంధ్ర - కర్నూలు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో జల వనరుల శాఖకు 16, 705 కోట్లు కేటాయించినప్పటికీ కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టు,ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణానికి నిధులు కేటాయింపులు లేకపోవడం బాధాకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య విమర్శించారు. సోమవారం రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోపై ఆయన మాటాడుతూ బడ్జెట్లో నిధులు కేటాయిస్తారని ప్రాజెక్టుల నిర్మాణ పను లు ప్రారంభమవుతాయని జిల్లా ప్రజలు ఆశించారన్నారు. నిధులు కేటాయింపులు లేకపోవడం జిల్లాలో పశ్చిమప్రాంతం మరింత వెనుకబాటుకు కరువు కాటకాలకు నిలయంగా మారే ప్రమాదముంది బడ్జెట్లో సవరణలు చేసి స్పష్టంగా నిధులు కేటాయింపులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సూపర్ సిక్స్‌లో భాగమైన అన్నదాత సుఖీభవ,తల్లికి వందనం,18నుంచి 60 ఏళ్ల మహిళలకు నెలకు 1500 రూపాయలు ఖాతాలకు జమ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ బడ్జెట్ లో కేటాయింపులు చేయకపోవడం ప్రజలకు నిరాశ కలిగించింది.

విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై విద్యార్థులు ఉద్యమాల సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్రలు పిలుపు నిచ్చారు. సోమవారం ఎమ్మిగనూరు స్థానిక సిపిఐ ఆఫీస్‌లో పట్టణ నాయకులు సమీర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభలను ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర ఏఐఎస్ఎఫ్ నాయకులు రంగస్వామి మాట్లాడుతూ దేశంలో బీజేపీ విద్య కాషాయీకరణ కార్పోటీ కరణ ప్రైవేటీకరణకు తెరలేపుతుందని వారన్నారు. రాష్ట్రంలో జీవో నెంబర్ 117 ను అమలు చేసి జిల్లాలో అనేక ప్రభుత్వ పాఠశాలల విలీన పరక్రియకు ముగ్గు చూపడం ద్వారా అనేకమంది 3,4,5 తరగతుల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు దస్తగిరి, రవి, సమీర్, శివ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ నూతన కమిటీ ఎన్నిక : అనంతరం ఏకగ్రీవంగా పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా విష్ణు కార్యదర్శిగా అబ్దుల్ ఖాదర్ భాష కోశాధికారిగా సమీర్ ఉపాధ్యక్షులు సంతోష్, ఎర్ర సామి , మోహన్,వినోద్ సహాయ కార్యదర్శులు వీరేష్,బాబు,కార్తీక్,11మంది సమితి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

ముందే ఇరుకు రోడ్లు...ఇసుక ట్రక్కులతో ఇక్కట్లు

విశాలాంధ్ర - సి.బెళగల్ : ముందే ఇరుకు రోడ్లు ఆపై ఇసుక టిప్పర్లతో రోడ్డుపై వెళ్లే వాహనదారులు చాలా ఇబ్బందులు, సి.బెళగల్ మండల పరిధిలోని పోలకల్ గ్రామం నుండి ఈర్లదిన్నె, ముడుమాల ఇసుక రీచ్ లకి ఆ రోడ్డు గుండా వందల సంఖ్యలో ఇసుకను తీసుకుపోవడానికి టిప్పర్లు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. అలా ఇసుక టిప్పర్లు వస్తూపోతూ ఉండడంతో ఆ రోడ్డు గుండా వెళ్లే మిగతా వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతూ ఉంటారు. అందువలన ముడుమాల నుండి పోలకల్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టి ఆ రోడ్డు మార్గం గుండా పోయే వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు మరియు ఆయా గ్రామాల పెద్దలు పలుమార్లు విన్నవించినప్పటికీ ఎటువంటి స్పందన లేదని అంటున్నారు. కనీసం ఇసుక తీసుకుపోవడానికి వచ్చే కాలి టిప్పర్లు ఈ రోడ్డు గుండా వెళ్లి ఇసుకలోడు చేసుకున్న తరువాత కొత్తకోట మీదుగా కర్నూల్ రోడ్డు వైపు వెళ్లేందుకు చర్యలు చేపట్టాలని ఎన్ని మార్లు మొరపెట్టుకున్నా కూడా చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లుగా ఉందని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా యంత్రాంగం ద్రుష్టి సారించి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

రైతులకు పెట్టుబడి సాయం అందించాలి

దేవనకొండలో

ఆదోని రూరల్‌లో

నందవరంలో

హొళగుందలో

ఆస్పరిలో

తుగ్గలిలో

విశాలాంధ్ర - కర్నూలు : రాష్ట్రప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు పెట్టుబడి సహాయం రూ 20,000 వెంటనే రైతుల ఖాతాలో జమచేయా లని ఏపీ రైతుసంఘ రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టర్ కార్యాల యం ఎదుట ధర్నా నిర్వహించారు, ఈ ధర్నాకు బి సురేంద్ర యాదవ్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.జగన్నాథం. ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు హాజరై ప్రసంగిస్తూ రై తులు అప్పులు చేసి పంట సాగు చేస్తున్నారని అధిక వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు పండించిన పంట లకు సరైన ధరలు రావడం లేక మరో వైపు నకిలీ విత్తనాలతో రైతులు చాలా ఇబ్బందులు పడుతు న్నారన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతుల ఖాతాల్లో 20వేలు జమచేయాలని కోరారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీరు ప్రాజెక్టులు పూర్తి చేసి నీరు అందించాలన్నారు. తెలంగాణ తరహాలో రైతులకు 2.5 లక్షలు రుణమాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రబియా, హేమంత్ కుమార్ ,రామదాసు ,స్వాములు ,కృపమ్మ ,మధు మొదలగు వారు పాల్గొన్నారు.

అంబులెన్స్‌ను ఢీ కొని వ్యక్తి దుర్మరణం

విశాలాంధ్ర - గోనెగండ్ల : గోనెగండ్ల మండల పరిధిలోని వేముగోడు గ్రామ సమీపంలో వేముగోడు గ్రామానికి చెందిన వ్యక్తి కోడుమూరు లో ఇంటి సరుకుల సంత చేసుకొని వస్తుండగా ఎదురుగా ఎమ్మిగనూరు నుండి కర్నూల్ కి వెళుతున్న అంబులెన్స్ ఢీ కొని న ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొక వ్యక్తికి ఒక కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మహేష్ , సుజ్ఞానం అనే వ్యక్తులు వేముగోడు గ్రామానికి చెందినవారుగా గుర్తించారు. అలాగే మరో వ్యక్తికి తీవ్ర గాయాలతో చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు మహేష్ కు భార్య రాధ ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడు గ్రామంలో సచివాలయంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇంటి యజమాని కోల్పోవడంతో భార్య పిల్లలు ఆర్తనాధాలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. దిక్కులేని వారయ్యారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక సిఐ ఘటన స్థలానికి వెళ్లి మృతుడి మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 12, నవంబర్ 2024

ఉర్దూ పాఠశాల భవనాన్నికి నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర - దేవనకొండ : దేవనకొండ మండల కేంద్రం లోని ముస్లిం మైనర్టీ జనాభా ఎక్కువగా ఉన్నారు దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఉర్దూ పాఠశాల ఏర్పాటుకు ముందు కొచ్చింది ఉర్దూ పాఠశాల భవనం ఏర్పాటు కోసం దేవనకొండ సంతమార్కెట్ గ్రామ పంచాయతీ స్థలం 'ఇవ్వడం జరిగింది. 2014 టీడీపీ ప్రభుత్వంలో మంజూరు పత్రం వచ్చి పనులు ప్రారంభించారు కొంత పని మొదలు పెట్టారు కానీ ఆ తరువాతి కాలంలో మధ్యలో వదిలేశారు ఇప్పటికీ మొండి గోడలు ఉన్నాయి 2017-18 లో 7 లక్షల రూపాయలతో స్కూల్ కమిటీ ద్వారా పనులు ప్రాంభించారు. కానీ ప్రభుత్వం మారింది అని మధ్యలోనే పని ఆగిపోయింది ప్రస్తుతం దీన్ని తిరిగి పూర్తి చేయడానికి అప్పటి రేట్లు గిట్టుబాటు కాదు అని కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రావడం లేదు అని తమరు దయ ఉంచి ప్రస్తుతం ఉన్న పరిస్థులను దృష్టి లో పెట్టుకుని నిధులు మంజూరు చేయాలని ప్రస్తుతం అరకొర వసతులతో దేవనకొండలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్య చెబుతున్నారు. తక్షమే నిర్మాణం చేపట్టి పనులు పూర్తిచేసి పేద విద్యార్థులకు విద్యను అందించాలి అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీవీఎంసీ సభ్యులు కాకర్ల శాంతికుమార్,సంపత్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేయడం తగదు

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో అపార్ ఐడి నమోదు చేయడంలో ఉపాధ్యాయుల పైన తీవ్రమైన ఒత్తిడికి విద్యాశాఖ అధికారులు గురి చేస్తున్నారని ఎస్టియు రాష్ట్ర అకాడమిక్ కమిటీ సభ్యులు,రాష్ట్ర కౌన్సిలర్ మహాదేవప్ప తెలియజేశారు. సోమవారం ఎస్టీయు భవన్లో ఆదోని కౌతాళం మండలాల ముఖ్య కార్యకర్తల సమా వేశం ఆదోని మండల అధ్యక్షుడు చింతకుంట రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర కౌన్సిలర్ మహాదేవప్ప,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎంసి సుంకన్న,జిల్లా కార్యదర్శి గోపాల్,జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ అపార్లో సర్వర్ సమస్యలు తొలగించి ఉపాధ్యా యుల పైన ఒత్తిడి లేకుండా చూడాలని కోరారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలుపై దృష్టి పెట్టడం లేదని, పెండింగ్లో ఉన్న ఆర్థిక బకాయిలలో వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎంతగానో ఆత్రుతగా ఎదురు చూస్తున్న 12వ పిఆర్సి లో భాగంగా మధ్యంతర భృతిని(ఐఆర్) 30 శాతం ప్రకటించాలని పేర్కొన్నారు. అపర్లో స్థానిక ఉపాధ్యా యులకు అవకాశం కల్పించాలన్నారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ బాబు,ఆర్థిక కార్యదర్శి షేక్షావలి మండల నాయకులు పులి,అంజనేయ, గణేష్ రామ్మోహన్ రెడ్డి, వేణుగోపాలరావు,మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ కర్నూలు : మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు భారత జాతి ఎన్నటికీ మరువలేదని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మాజీ మెంబర్ పరిగెల మురళీకృష్ణ అభిప్రాయపడ్డారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 136 వ జయంతి కార్యక్రమం సందర్భంగా ముందుగా డిసిసి అధ్యక్షులు పి మురళీకృష్ణ ఆధ్వర్యంలో కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు టిబి వార్డులో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన అనంతరం పార్టీ కార్యాలయంలో ఆజాద్ చిత్ర పటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎన్సీ బజారన్న, షేక్ ఖాజా హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ మైనింగ్ ఫ్యాక్టరీ తనిఖీ

విశాలాంధ్ర - తుగ్గలి : మండల పరిధిలోని పగిడిరాయి గ్రామంలో గోల్డ్ మైనింగ్ ఫ్యాక్టరీని సోమవారం పత్తికొండ ఆర్డిఓ డాక్టర్ ఎస్. భరత్ నాయక్ తనిఖీ నిర్వహించారు.గత కొన్ని సంవత్సరాల నుండి ఆస్ట్రేలియా కి చెందిన జియో మైసూర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బంగారు త్రవ్వకాలు చేపడుతున్నారు. దీంతో ఇటీవల కొత్తగా వచ్చిన ఆర్డిఓ డాక్టర్ ఎస్ భరత్ నాయక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమాదేవి ,మండల సర్వేర్ సుధాకర్ ,విఆర్వోలు కాశి రంగనాథ్, నయూమి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విద్యా దినోత్సవం

విశాలాంధ్ర - కౌతాళం: భారతరత్న, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా అబుల్ కలాం చిత్రపటానికి పాఠశాల సెక్రెటరీ మైనుద్దీన్, ఇన్చార్జ్ జయలక్ష్మి, రాజు, సీనియర్ ఉపాధ్యాయులు ఈరన్న, ఉపాధ్యాయ బృందం పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ఎంపీడీవో సుబ్బరాజు, సెక్రటరీ సయ్యద్ మైముద్దీన్ మాట్లాడుతూ మీలో ప్రతి ఒక్కరూ చదువుకోవడానికి సమయాన్ని కేటాయిస్తే అదే చదువు మీ సమయాన్ని, భవిష్యత్తును ఉన్నతమైన స్థానంలో నిలబెడుతుందని సూచించారు.

అక్షరాస్యులుగా మార్చే బాధ్యత వాలంటరీలదే

విశాలాంధ్ర - ఆస్పరి : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాత్ పథకం కింద డ్వాక్రా మహిళల్లో చదువు లేని వయోజన మహిళలకు రాత్రి సమయంలో చదువు చెప్పి అక్షరాస్యులుగా మార్చే బాధ్యత వాలంటరీలదే అని ఎంపీడీవో గీతావాణి తెలిపారు. సోమవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో వివోఏలు, వాలంటరీలకు ఉల్లాస్ పథకం పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం చేపట్టారు. నేటితో ఈ శిక్షణా తరగతులు ముగిశాయి. ఇందులో వారికి ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, వాలంటీర్ వ్యవస్థ ఎలా పనిచేయాలి, అక్షర వెలుగు వంటివి వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు తుకారామ్, అశ్విని, నిర్మల, వివోఏలు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

లైవ్ హిస్ట్రోస్కోపీ వర్క్ షాప్ విజయవంతం

విశాలాంధ్ర - బళ్ళారి చౌరస్తా : స్థానిక కొత్త బస్టాండ్ జెమ్ కేర్ కామినేని హాస్పిటల్లో ఎఫ్ఓజీఎస్ఐ ఆధ్వర్యంలో కేఓజీఎస్, జమ్ కేర్ కామినేని హాస్పిటల్స్ సహాయ సహకారాలతో ఈనెల 10న కర్నూల్ లోనే మొట్టమొదటిసారిగా జాతీయస్థాయి లైవ్ హిస్ట్రోస్కోపి వర్క్ షాప్ నీ నిర్వహించడం జరిగిందని జెమ్ కేర్ కామినేని హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్క్ షాప్ లో భారత దేశ నలుమూలల నుంచి ఏడుగురు స్పెషలైజేషన్ చేసిన గైనకాలజిస్ట్ డాక్టర్లు హాజరై 14 హిస్ట్రోస్కోపీ సంబంధించిన సర్జరీలను ఉచితంగా చేశారని తెలిపారు.సర్జరీలు జంకేర్ కామినేని హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ వి. శృతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సర్జరీలను లైవ్ లో చూడడానికి రాష్ట్రం నలుమూలల నుంచి దాదాపు 200 మంది గైనకాలజిస్టు , పీజీ చేస్తున్న విద్యార్థులు వచ్చారని వారికి ఆడిటోరియంలో లైవ్ బ్రాడ్కాస్టింగ్ ద్వారా సర్జరీలను చూసే అవకాశాన్ని కల్పించామని చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమాని కి ఫాగ్సి సెక్రటరీ డాక్టర్ వి రాధాలక్ష్మి , ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్. వెంకటరమణ సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఇలాంటి లైవ్ సర్జరీలు జరగడం జంకేర్ కామినేని హాస్పిటల్లో ఇది రెండో సారి అని చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్స్ ఎస్ రవిబాబు , డాక్టర్ రామ్మోహన్ , డాక్టర్ బాల మురళీకృష్ణ -లాప్రోస్కోపిక్ సర్జన్ , డాక్టర్ ఆదిత్య -, డాక్టర్ మాధవి -అనస్థీషియా, డాక్టర్ రాఘవేంద్ర -బీకార్డియాలజిస్ట్ , డాక్టర్ గణేష్ -చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ,నదీమ్ -ఆపరేషన్ హెడ్ ,డాక్టర్ కీన్ కౌల్ ఏజీఎం, ఆపరేషన్ థియేటర్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని లైవ్లో వీక్షించడానికి విచ్చేసిన పీజీ విద్యార్థులు , గైనకాలజిస్టులు సీఈవో డాక్టర్ చంద్రశేఖర్ నీ అభినందించారు.

మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : స్థానిక బీ క్యాంప్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో సోమవారం మౌలానా అబుల్ కలాం అజాద్ 135వ జయంతిని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన దేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి భాటసారి అని కొనియాడారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఎస్.వెంకటేశ్వర్లు లైబ్రరియన్(కర్నూల్) మాట్లాడుతూ మౌలానా బహుముక భారతీయుడు, పండితుడు, రచియత, స్వాతంత్ర్య సమరయోధుడు మరియు విద్యావేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు రామకృష్ణ,మల్లికార్జున బోధనా సిబ్బంది మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - చాగలమర్రి : గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని టిడిపి నాయకులు తెలిపారు.స్థానిక పాతబస్టాండులో టిడిపి ప్రధాన కార్యదర్శి ఆలంసా గారి హనీఫ్,వార్డు సభ్యులు మౌళాళిల ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆదేశాల తో చాగలమరి పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా చేపట్టామన్నారు. ప్రతి తెలుగుదేశం నాయకులు, కార్యకర్త టిడిపి అభిమానులు తప్పనిసరిగా సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు తో కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాఠశాల కమిటీ చైర్మన్ గౌస్ మొహిద్దీన్, నాలుగవ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు,పీరమ్మగారి హుసేన్‌సావళి, అబ్దుల్లా, మాబుపీరా,ఎస్పిమాబాష,గడెకారిమహమ్మద్,మాబు తదితరులు పాల్గొన్నారు.

అన్న వితరణకు భక్తుల విరాళాలు

విశాలాంధ్ర - మహానంది : మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల కొరకు దేవస్థానం అధికారులు అమలు చేస్తున్న నిత్యాన్నదాన పథకానికి భక్తులు విరివిగా విరాళాలను అందజేశారు. కార్తీక మాసం రెండవ సోమవారం నంద్యాల లోని బాలాజీ కాంప్లెక్స్ కు చెందిన కూరాకూ కృష్ణ మూర్తి, ఆయన భార్య జ్యోతి దంపతులు 34వేల రూపాయలు,ఈవిరాళాన్ని అందజేసినట్లు తెలిపారు.అలాగే మసీదుపురం గ్రామానికి చెందిన శ్రీనివాస రెడ్డి ఒక లక్ష1 116 వేల రూపాయలను ఈఓ శ్రీనివాస రెడ్డి కి అందజేశారు. వారికి బాండు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.అనంతరం వేదపండితులు రవిశంకర్ అవధాని వేదాశీర్వచనం చేశారు.ఈకార్యక్రమంలో ఏ ఈఓ మధు, సూపరిడెంట్ శశిధర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఐక్యమత్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చు

విశాలాంధ్ర - గడివేముల : దూదేకుల సంఘం ఐకమత్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చు అని గడివేముల మండల సంఘం అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ జమాల్ బాషా తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన గడివేములలోని కొత్త బస్టాండు ప్రాంతంలోని దూదేకుల భవన్ వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో దూదేకుల కులస్తులకు ప్రాధాన్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా దూదేకుల కులస్తులు అధికంగా ఉన్న డొంగు ప్రాంతంలో ప్రత్యేక మసీదు కొరకు స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. మండల, జిల్లా, రాష్ట్రస్థాయి దూదేకుల సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు ఆర్మీ జమాల్ బాషా, టీచర్ మా భాష, మస్తాన్ వలి,యాసిన్ భాష, సుభాన్, షేక్షావలి, సోపి, రఫీ, చంటి, ముక్తార్, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ టైక్వాండో పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేసామని రాష్ట్ర టైక్వాండో జనరల్ సెక్రెటరీ ఎల్.టి చంద్రమౌళి తెలిపారు. పట్టణంలోని మౌళి టైక్వాండో అకాడమీ నందు సబ్ జూనియర్ టైక్వాండో సెలక్షన్స్ జరిగాయి. కర్నూలు, నంద్యాల, ఆళ్లగడ్డ కు సంబంధించిన టైక్వాండో క్రీడాకారులు సుమారు 100 మంది ఈ పోటీలలో పాల్గొన్నారు. సెలక్షన్స్ నిర్వహించి ఇందులో గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశామన్నారు.ఈనెల 15 నుండి 17వ తేదీలలో ప్రకాశం జిల్లా కందుకూరు లో జరగబోవు 38వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ టైక్వాండో పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని చంద్రమౌళి వివరించారు. నంద్యాల కు చెందిన జాతీయ క్రీడాకారుడు ఎస్ ఫర్హతుల్లా, జాతీయ క్రీడాకారిణి ఎల్. టి భువనేశ్వరి, కర్నూలుకు చెందిన కోచ్ ఇబ్రహీం కర్నూలు బషీర్, నాయక్ తదితర కోచ్ లు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలి

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్ : ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసు రత్నం, పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, సీనియర్ నాయకులు ఏం రజాక్ లు కోరారు. సోమవారం పట్టణంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాపోరుయాత్ర గరీబ్ నగర్, స్వరాజ్ నగర్, ఇందిరానగర్, సాయిబాబా నగర్, అక్కిరాజు కాలనీ, పద్మావతి నగర్ తదితర కాలనీలో ప్రజా పోరు యాత్రను చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి రామ్ నాయక్, జి నాగేశ్వరావు, షేక్ ఇస్మాయిల్, సద్దాం హుస్సేన్, భాస్కర్, ఏ కిరణ్, మహమ్మద్, సామేలు, నూర్, ప్రతాప్, గణపతి, శేషయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు

అమ్మవారికి కాసుల హారం బహుకరణ

విశాలాంధ్ర - మహానంది : పుణ్యక్షేత్రంలో వెలసినటువంటి శ్రీకామేశ్వరి దేవి అమ్మవారికి కాసుల హారం విరాళంగా అందజేసినట్లు ఈఓ శ్రీనివాస రెడ్డి సోమవారం తెలిపారు. కర్నూలు జిల్లా, పెద్ద పాడు గ్రామానికి చెందిన రెడ్డిగారు చంద్రకళాదర్ రెడ్డి కుమారుడు లోకేష్ రెడ్డి మాధవి దంపతులు 17.5 గ్రాముల బంగారం కాసుల హారాన్ని భక్తితో అందజేసినట్లు తెలిపారు. వారిని వేదపండితులు రవిశంకర్ అవధాని ఆశీర్వదించి స్వామివార్ల ప్రసాదాలను అందజేశారు.

రేషన్ షాప్ డీలర్ల సమస్యలను పరిష్కరిస్తా

విశాలాంధ్ర - తుగ్గలి : మండలంలోని రేషన్ షాపు డీలర్ల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తహసిల్దార్ రమాదేవి అన్నారు. ఇటీవల తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన రమాదేవిని సోమవారం రేషన్ షాప్ డీలర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రేషన్ షాప్ డీలర్లు సమస్యలను తహసిల్దార్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో నిత్యవసర సరుకులు సరఫరా అయ్యే విధంగా డీలర్లు చూడాలని ఆమె తెలిపారు. ఏమైనా డీలర్ల సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ డీలర్ల సంఘం నాయకులు చంద్రశేఖర్ యాదవ్, రామచంద్రారెడ్డి, పగిడిరాయి సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సూపరింటెండెంట్‌గా ఇద్దరు నియామకం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఇద్దరు డిప్యూటీ సూపరిం టెండెంట్‌గా యూరాలజీ ప్రొఫెసర్, హెచ్ ఓ డి, డా.కె.సీతా రామయ్య ,జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ డా.డి.శ్రీరాములును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు హాస్పిటల్ పర్యవేక్షకులు డాక్టర్ కే వెంకటేశ్వర్లు తెలిపారు. ఆసుపత్రిలో పాలన సౌలభ్యం కొరకు ఇద్దరు డిప్యూటీ సూపరింటెండెంట్‌లను నియమించినట్లు తెలిపారు.డిప్యూటీ సూపరింటెండెంట్‌లు డా.కె.సీతా రామయ్య, డా.డి.శ్రీరాములు హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా.శివ బాల నగాంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : స్థానిక పడకండ్ల కేపీజి హైస్కూల్ లో సోమవారం జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి 137 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆళ్లగడ్డ ప్రైవేట్, అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు అమీర్ భాష ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రఫీ, సుభ, దేవి, కళ్యాణి, సుబ్బమ్మ,అశ్విని, లక్ష్మీ రెడ్డి, జమాల్ భాష , జయకర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర -గోనెగండ్ల: ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం రాష్ట్ర విద్యార్థి సంఘ నాయకుల ఆదేశాల మేరకు మండల కేంద్రమైన గోనెగండ్లలో , ఏఐఎస్ఎఫ్ మండల సమితి, జిల్లా అధ్యక్షుడు డి సోమన్న, పిలుపునిస్తూ కర్నూలు జిల్లాలో ఏఐఎస్ఎఫ్ 30వ మహాసభలను జయప్రదం . చేయాలన్నారు. అలాగే అఖిల భారత విద్యార్థి సమాఖ్య డి సోమన్న, జిల్లా కార్యవర్గ సభ్యుడు పూజారి మునిస్వామి గోనెగండ్ల మండల సమితి ఆధ్వర్యంలోన పాల్గొని విద్యార్థుల సమావేశం నిర్వహించారు. అనంతరం గోనెగండ్ల మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది.మండల అధ్యక్షుడిగా సంతోష్, మండల కార్యదర్శిగా దావుద్,ఉపాధ్యక్షులు భరత్, విజయ్,హరిబాబు, సహాయ కార్యదర్శులు గా ముషారఫ్,హనీఫ్,రాకేష్, కోశాది కారి గావినోద్ కుమార్, లను ఎన్నుకోవడం జరిగిందన్నారు.

ప్రజలు గొడవలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ప్రజలకు గొడవలకు దూరంగా ఉండాలని ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్ర బాబు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కల్లుకుంట, పెద్దకడబూరు గ్రామాలను సందర్శించి గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొడవలు, కొట్లాటల వల్ల కేసులు నమోదు కావడం వలన ప్రజలు తీవ్రంగా నష్టపోతారని వివరించారు. గొడవపడే ముందు కొద్దిసేపు ఆలోచన చేస్తే చాలా వరకు నేరాలు తగ్గుముఖం పడతారన్నారు. అలాగే వాహనాలను నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చునని తెలిపారు. ఈ మధ్య కాలంలో సైబర్ నేరాలు ఎక్కువై చాలా మంది మోసపోతున్నారని, ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీలు అడగడం, పార్ట్ టైం జాబు చేయమనడం వంటి వాటికి రెస్పాన్స్ ఇవ్వరాదన్నారు. మోసపోయిన వారు వెంటనే 1930 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈయన వెంట కోసిగి సీఐ మంజునాథ్, ఎస్ఐ నిరంజన్ రెడ్డి, పోలీసు సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

టౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె టౌన్ సిఐగా ప్రవీణ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీలో భాగంగా కర్నూలు విఆర్ నుంచి బనగానపల్లెకు ట్రాన్స్ఫర్ కావడం జరిగింది. ఇక్కడ విధులు నిర్వహించిన సీఐ కృష్ణయ్య యాదవ్‌ను నంద్యాల విఆర్ కు బదిలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక చర్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తానన్నారు. సీఐ ప్రవీణ్ కుమార్ ను ఎస్సై దుగ్గిరెడ్డి, పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉపన్యాస, వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలోని వివేకానంద ఆడిటోరియం నందు ప్రపంచ సైన్స్ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవ, బాలల దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సమాజంలో అవయవదానం గురించి అవగాహన, విద్యార్థుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలను పర్యావరణ పరిరక్షణలో కృత్రిమ మేధపాత్ర అనే అంశంపై ఉపన్యాస పోటీలను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, జిల్లా ఉప విద్యాశాఖాధికారి మహబూబ్ బేగ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించినట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. మన దేశ మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్, రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనంట్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, ఎంఇఓ బ్రహ్మం నాయక్, రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి, ఉస్మాన్ భాష, రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గాన్ మోటివేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ, గ్రీన్ కాప్ జిల్లా అధ్యక్షుడు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు మద్దిలేటి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన సుమారు 36 పాఠశాలలకు చెందిన 360 మంది విద్యార్థులు వ్యాసరచన పోటీలకు, 60 మందికి పైగా విద్యార్థులు ఉపన్యాసాల పోటీలకు హాజరయ్యారు. ముఖ్య అతిథి ఫిరోజ్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను పెంపొందించే విభిన్న కార్యక్రమాలు చేపట్టడం చాలా హర్షించదగ్గ విషయమని, రెడ్ క్రాస్ సొసైటీకి అన్ని విషయాలలో సహాయ సహకారాలు అందిమన్నారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి మహబూబ్ బేగ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వైవిధ్యమైన అంశాలతో విభిన్న పద్ధతులతో కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. చైర్మన్ దస్తగిరి మాట్లాడుతూ ఇంత భారీ ఎత్తున చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన డిఇఓ జనార్దన్ రెడ్డి, ప్రభుత్వ ఉపాధ్యాయులను వ్యాసరచన పోటీలకు అబ్జర్వర్లుగా, ఉపన్యాస పోటీలకు జడ్జిలుగా కేటాయించి కార్యక్రమ విజయవంతానికి సహకరించారని వారికి ధన్యవాదాలు తెలిపారు.

ప్రజా సమస్యలపరిష్కార వేదికకు మూడు వినతులు

విశాలాంధ్ర - సి బెళగల్ : మండల కేంద్రమైన సి.బెళగల్ లోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మూడు వినతులు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. తన భూమి కొలతలు సరిగా లేవని ఒక రైతు అలాగే ఆన్లైన్ సమస్యలు పరిష్కరించాలని ఇద్దరు రైతులు వినతి పత్రాలు ఇచ్చినట్లు తెలిపారు.

పార్కింగ్ స్థలానికి వేలంపాట

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక గుత్తి పెట్రోల్ పంపు సమీపంలోని వాహనాల పార్కింగ్ స్థలమునకు రాబోయే ఏడాది కాలానికి సంబంధించి సోమవారం నగరపాలక అధికారులు వేలంపాట నిర్వహించారు. ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలో నగరపాలక కౌన్సిల్ హాలులో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ అధ్వర్యంలో వేలంపాట నిర్వహించగా, ఎక్కువ మొత్తంలో వేలంపాట పాడి కే.మధు అనే వ్యక్తి రూ.5,06,000/ లక్షలకు పార్కింగ్ స్థలాన్ని దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఓ జునైద్, ఆర్ఐలు భార్గవ్, తిప్పన్న, సిబ్బంది రాజు, వందన పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీలు టీటీపీలో చేరిక



విశాలాంధ్ర - ఆదోని రూరల్: పట్టణంలోని బార్పేటకు చెందిన ముస్లిం మైనార్టీలు దాదాపు 35 కుటుంబాలు టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ సమక్షంలో ఆమె నివాసంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి చర్యలపై విశ్వాసంతో సయ్యద్ సాబీర్ అలీ, సయ్యద్ హసీం అలీ, సయ్యద్ మొహమ్మద్, కటికే ఖాజా ఉసేన్,కటికె ఇమ్రాన్, కటికే టాబ్రెజ్,కటికే సమీర్,షేక్ వహీద్,షేక్ వాజిద్, షేక్ రోషన్,షేక్ శైనుల్లా యూసుఫ్, షకీల్ ఖాన్,షేక్ అహమ్మద్, షైనుల్లా అల్తాఫ్ ఉసేన్, రోషన్ అల్తాఫ్ ఉషైన్,షేక్ శఫీ పార్టీలో చేరడం జరిగిందని మీడియాకు తెలియజేశారు.

మృతుని కుటుంబానికి చెక్కు పంపిణీ

విశాలాంధ్ర - నందవరం : మండల పరిధిలో ముగతి గ్రామానికి చెందిన బోయ ఈశ్వరప్ప అనే వ్యక్తి ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ రూ.340లతో పాలసీ చేయడంతో ఆయన మరణం కుటుంబ సభ్యులకు రూ.లక్షలు చెక్కుల ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ సిహెచ్ రవి కళాధర్ శర్మ అందజేశారు. ఈశ్వరప్ప గత మూడు నెలల క్రితం అనారోగ్య కారణాల వలన సెప్టెంబర్ 24వ తేదీన మరణించారు. కేవలం సంవత్సరానికి రూ.340 పాలసీ చేసినందుకు నామినీ (భార్య) శాంతమ్మకు సోమవారం రోజున ఎమ్మిగనూరు ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ సమక్షంలో రూ. 2లక్షల చెక్కు అందజేశారు.ప్రజలు తమకు చేతనైనంత మొత్తాన్ని పాలసీ రూపంలో చెల్లించి, మరణాంతరం కుటుంబానికి బాసటగా నిలవాలని మేనేజర్ కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ప్రసాద్ రావు, క్లర్క్ వై. నరసింహారావు, ఎస్బిఐ సిబ్బంది, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు రాజు, వెంకట్ రెడ్డి, మాలం బాబా, దుర్గమ్మ, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

వైన్ షాపును తొలగించాలి

విశాలాంధ్ర - ఆదోని క్రైమ్ : మున్సిపల్ మెయిన్ రోడ్డు లోని వైన్ షాపును తొలగించాలని సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా కన్వీనర్ గౌస్ ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కి మెమొరండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదోని మునిసిపల్ హై స్కూల్ పక్కన కొత్తగా వైన్ షాప్ ఏర్పాటు చేయడంతో ప్రజలతోపాటు,చుట్టుపక్కల ఉన్న మునిసిపల్ హైస్కూల్, నెహ్రూ మెమోరియల్ స్కూల్ ఉండడంతో వేలాదిమంది విద్యార్థులు ప్రధాన రోడ్డుపై నుండి వెళ్లాలని,పక్కన కోర్టు ఆవరణం ఉండడం వల్ల ఇబ్బంది కలుగుతుందని వెంటనే ఆ వైన్ షాప్ ని తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున పెద్ద ఎత్తైన త్వరలో ధర్నా చేస్తామని అసెంబ్లీ కన్వీనర్ గౌస్ ఖాన్ అన్నారు. అర్జీ విషయంపై సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు, పాల్గొన్నారు.

రాష్ట్రంలో అందరూ అక్షరాసులుగా మారాలి

విశాలాంధ్ర - కృష్ణగిరి : రాష్ట్రంలో అందరూ విద్య నేర్చుకొని అక్షరాసులుగా మారాలని జిల్లా అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి ఫయాజ్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో స్థానిక వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్ మాట్లాడుతూ మనదేశంలో 100 శాతం అక్షరాస్యత కలిగిన రాష్ట్రాలు కేవలం రెండు కేరళ ,మణిపూర్ అన్నారు. మిగతా అన్ని రాష్ట్రాల్లో కూడా 100 శాతం అక్షరాస్యత సాధించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం75 శాతం, రాష్ట్రప్రభుత్వం 25 శాతం నిధులతో ఈ ఉల్లాస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొదటి విడత కింద జిల్లాలో 9 మండలాలు తీసుకోవడం జరిగిం దన్నారు. ప్రతి మండలం నుండి 3500 మందికి నిరక్షరాశులకు చదువు నేర్పించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. ప్రతిరోజు10మంది నిరక్షరాశులకు గ్రామంలో ఉన్న చదువుకున్న మహిళలు, పురుషులు స్వచ్ఛందంగా చదువు నేర్పించాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నిరక్షరాశులకు ముఖ్యంగా అక్షరాస్యతతో పాటు, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, కొన్ని మహిళలకు సంబంధించిన చట్టాలపై, మొబైల్ వాడకం పై తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షులు సరోజ, సీసీలు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.